రైతులకు రుణమాఫీ ముగిసిన కథ

మొదటిపేజీ తరువాయి...

చేయాల్సిన కాడికి రుణమాఫీ చేశామని చెప్పారు. 'రుణమాఫీకి సంబందించి వీళ్ల దగ్గర (బీజేపీ ఎమ్మెల్యేల వైపు చూస్తూ) కన్ఫ్యూజన్ ఉన్నది. కానీ నా దగ్గర కన్ఫ్యూజన్ లేదు. ప్రభుత్వానికి అంతకంటే కన్ఫ్యూజన్ లేదు. చెప్పదలుచుకున్నది ఏమిటంటే ఖాతాలు వేరు.. కుటుంబాలు వేరు. ప్రభుత్వ నిర్ణయం ఇప్పుడు మీకు ప్రత్యేకంగా చెప్పదలుచుకున్నది ఏమిటంటే.. రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలు మాత్రమే మాఫీ చేయాలనేది ప్రభుత్వ నిర్ణయం. రూ.2 లక్షలకుపైన లేదు. రూ.2 లక్షలలోపు బ్యాంకు రుణాలు ఉన్న కుటుంబాలు 25 లక్షలు ఉన్నట్టు మాకు వివరాలు చేరినయి అధ్యక్షా! ఆయా కుటుంబాలకు రూ.20,616 కోట్లు జమ చేయటం జరిగిందని గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నా. మీరు కన్ఫ్యూజ్ కావొద్దు.. ప్రజలను కన్ఫ్యూజ్ చేయొద్దు' అని తుమ్మల నాగేశ్వరరావు అసెంబ్లీలో స్పష్టంగా ప్రకటించారు.

దేవుళ్లపై ఒట్టేసి మాట తప్పడం దుర్మార్గం

- దేవుళ్లపై విశ్వాసం ఉంటే 31 వేల కోట్లు మాఫీ చేయాలి
- మాట తప్పితే బీఆర్ఎస్ వదలదు
- రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతాం
- మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక

అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): రుణమాఫీపై కాంగ్రెస్ సర్కారు పచ్చిమోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దేవుళ్లు, చర్చి, దర్గాలపై విశ్వాసం ఉంటే, ఇచ్చిన హామీ మేరకు రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేయాల్సిందేనని, మాటతప్పితే బీఆర్ఎస్ వెంట పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని స్పష్టంచేశారు. అసెంబ్లీ సాక్షిగా వ్యవసాయ శాఖ మంత్రి రుణమాఫీ పూర్తయిందని, రూ.2లక్షలపైన ఉన్న రైతులకు మాఫీ చేయ బోమని చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. 'రేవంత్‌రెడ్డీ.. పాలమూరు బిడ్డవి అయితే.. నీకు పౌరుషం ఉంటే.. నీకు నిజాయతీ ఉంటే.. మాట మీద నిలబడే వ్యక్తివే అయితే.. అసెంబ్లీలో మంత్రి చెప్పిన మాటను ఖండించు.. ఇచ్చినమాట నిలబెట్టుకో.. లేదంటే ఒట్టేసి మాటతప్పిన నీకు ఆ దేవుళ్ల శాపం తగులుతుంది..' అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అసెంబ్లీలో, బహిరంగ సభల్లో దేవుళ్లపై ఒట్టేసి ఇప్పుడు మాటతప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. రైతాంగాన్ని దగా చేసిన కాంగ్రెస్ సర్కారును ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అసెంబ్లీలో, బయట ఎప్పటికప్పుడూ నిలదీస్తూనే ఉంటామని స్పష్టంచేశారు. రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులను, ఎమ్మెల్యేలను, మంత్రులను, రేవంత్‌ను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. 'రూ.రెండు లక్షలపైనున్న రైతులు.. పైనున్న పైసలు చెల్లిస్తే రుణమాఫీ చేసే బాధ్యత నాదీ అని చెప్పిన రేవంత్‌రెడ్డీ.. ఇప్పుడు ఆ బాధ్యత ఏమైంది? రైతులకిచ్చిన మాట నిలబెట్టుకోవా?' అని నిలదీశారు.

బీఆర్ఎస్ వాకౌట్

అసెంబ్లీలో రుణమాఫీ పూర్తయిందని, రూ.2లక్షలకు పైనున్న వారికి చేయబోమని వ్యవసాయ మంత్రి చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

రుణమాఫీపై సర్కారు ప్రకటన సిగ్గుచేటు: నిరంజన్‌రెడ్డి

అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తుమ్మల ప్రకటించడం సిగ్గుచేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పటివరకు రూ.1.99,999 లక్షల వరకే మాఫీ అయిందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాడు ఓట్ల కోసం కుటుంబంతో సంబంధం లేకుండా రుణమాఫీ చేస్తామని ప్రకటించి, నేడు కుటుంబంలో ఒక్కరికే వర్తింపజేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కారు 15 నెలల పాలనలో సాగును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు.

లోకం పోకడ

ఎస్ఎల్‌బీసీ ఘటనకు నెలదాటింది!

- మృతదేహాల వెలికితీతలో పురోగతి ఏది?
- కాంగ్రెస్ ప్రయోజనాలకు 8 మంది కార్మికులు బలి
- ఎక్స్‌లో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): ఎస్ఎల్‌బీసీ సొరంగంలో విషాద ఘటన జరిగి నిన్నటితో నెలరోజులు పూర్తయిందని, మృతదేహాల వెలికితీతలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నదని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సొరంగం కూలడం, మృతదేహాల వెలికితీతలో జాప్యం జరుగుతుంటే కాంగ్రెస్ సర్కారు చోద్యం చూస్తున్నదని శనివారం ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాలతో ఎనిమిది మంది కార్మికులను పొట్టనబెట్టుకున్నదని దుయ్యబట్టారు. భూభౌతిక శాస్త్రవేత్తలు చేసిన హెచ్చరికలను పెడచెవిన పెట్టి ఆ ఎనిమిది మంది కార్మికుల ప్రాణాలను మృత్యుకుహరంలోకి నెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రులు చెప్పిన డెడ్‌లైన్ల క్యాలెండర్ మారిందని, సహాయక చర్యలో మాత్రం ఎలాంటి పురోగతి రాలేదని పేర్కొన్నారు. గల్లంతైన వారి కుటుంబాల క్షోభకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీ ఎక్కడ పూర్తయినట్టు?

- 16.65 లక్షల మంది రైతులకు కాంగ్రెస్ సర్కారు మొండిచేయి!
- మాఫీ చేస్తామన్నది 31 వేల కోట్లు.. చేసింది మాత్రం 20,616 కోట్లు
- కాంగ్రెస్ తీరుపై రైతుల ఆగ్రహం

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): రూ.2 లక్షలపైన రుణాలు ఉన్న రైతుల కుటుంబాలకు రుణమాఫీ చేసేది లేదని, ఇది ప్రభుత్వ నిర్ణయమని, ఈ విషయంలో ఎటువంటి కన్ఫ్యూజన్ లేదని వ్యవసాయ శాఖ మంత్రి అసెంబ్లీలో ప్రకటించడంతో ఇక రుణమాఫీ కథ ముగిసినట్టయ్యింది. రూ.2 లక్షలకుపైగా రుణాలు ఉన్న రైతులు, ఆ పై మొత్తం కడితే రుణమాఫీ చేస్తామంటూ ఇన్నాళ్లూ ఊరిస్తూ వచ్చిన ప్రభుత్వం చివరకు మొండిచేయి చూపింది. దీంతో మిగిలిన రైతులకు రుణమాఫీ ప్రక్రియను పక్కకు పెట్టినట్టేననే సంకేతాలను ప్రభుత్వం జారీ చేసిందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. సర్కారు లెక్కల ప్రకారం 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేయాలి. కానీ, ఇప్పటివరకు ప్రభుత్వం నాలుగు విడతల్లో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసింది. ఈ లెక్కన ఇంకా 16.65 లక్షల మంది రైతులకు రూ.10,384 కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉన్నది. లక్షల మంది రైతులకు రూ.వేల కోట్లు పెండింగ్‌లో ఉండగా రుణమాఫీ పూర్తయినట్టు ఎలా అవుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు.

ఇవీ రుణమాఫీ లెక్కలు

రుణమాఫీ చేయాల్సిన మొత్తం	రూ.31,000 కోట్లు
ఇప్పటివరకు చేసిన రుణమాఫీ	రూ.20,616 కోట్లు
ఇంకా చేయాల్సిన రుణమాఫీ	రూ.10,384 కోట్లు
సర్కారు లెక్క ప్రకారం రుణమాఫీ అర్హులు	42 లక్షల మంది
ఇప్పటివరకు రుణమాఫీ పొందిన రైతులు	25.35 లక్షలు
ఇంకా రుణమాఫీ కావాల్సిన రైతులు	16.65 లక్షలు

ఆర్టీసీ ప్రైవేటీకరణపై కార్మికుల్లో ఆందోళన

- ఎలక్ట్రిక్ బస్సులతో సిబ్బంది కుదింపు
- ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- అసెంబ్లీలో మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీ ప్రైవేటీకరణపై కార్మికులు ఆందోళన చెందుతున్నారని, ఈ విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. శనివారం అసెంబ్లీలో ట్రాన్స్‌పోర్ట్ అడ్మినిస్ట్రేషన్ డిమాండ్లు, గ్రాంట్లపై జరిగిన చర్చలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేవడం శుభపరిణామమే అయినా, ఈ సాకుతో సిబ్బందిని కుదించడం తగదని చెప్పారు. బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులపై పని ఒత్తిడి పెరగడంతో వారు గుండెపోటుకు గురవుతున్నారని, ప్రమాదాలు పెరుగుతున్నాయని, దీనిపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరారు. జర్నలిస్టుల రాయితీ పాసులపై 1/3 చార్జీలకు బదులు 2/3 చార్జీలు వసూలు చేస్తున్నట్టు తెలిసిందని, ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆటోడ్రైవర్లకు ఏటా రూ.12,000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆయిల్‌పామ్‌పై దృష్టి తగ్గింది

ఆయిల్‌పామ్ సాగుపై ప్రభుత్వం దృష్టి సారించడంలేదని హరీశ్‌రావు ఆరోపించారు. తన నియోజకవర్గమైన సిద్దిపేట నర్సరీలో మొక్కలు వృథాగా పడి ఉండటమే నిదర్శనమని చెప్పారు. సాగు పెంపుపై మంత్రితోపాటు అధికారులు నిరంతరం సమీక్షించాలని సూచించారు. రూ.2లక్షల లోపు రుణం ఉన్న చాలామందికి రుణమాఫీ కాలేదని చెప్పారు. తన నియోజకవర్గంలో సన్‌ఫ్లవర్ 6,500 టన్నులు పండిస్తే, 1,350 టన్నులే కొనుగోలు చేశారని వివరించారు. పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే జమచేసి వెంటనే అమల్లోకి తీసుకొనిరావాలని డిమాండ్ చేశారు.

ఆలయాలను అభివృద్ధి చేయండి

క్వశ్చన్ అవర్‌లో పలువురు సభ్యుల విన్నపం
పెట్టుబడులు ఆకర్షించే పనిలో ఉన్నం: జూపల్లి

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆలయాలను పట్టించుకోవడమే మర్చిందని పలువురు ఎమ్మెల్యేలు వాపోయారు. క్వశ్చన్ అవర్‌లో పలు ఆలయాల అభివృద్ధి, టూరిజం శాఖ చేపట్టాల్సిన పనులను ప్రశ్నలరూపంలో సభకు విన్నవించారు. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ అలంపూర్ జోగులంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. రామగుండంలోని గుడులను టూరిజం స్పాట్లుగా చేయాలని ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ డిమాండ్ చేశారు. గోదావరిఖనికి హరిత హోటల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెంలోని ఆలయాలను పట్టించుకోవాలని కూనంనేని సాంబశివరావు కోరారు. వేములవాడ గుడి పరిసరాల్లో కూడా బోట్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. బాసరలో టెంపుల్ టూరిజం మెగురుపర్చాలని విఠల్‌రెడ్డి కోరారు. తమ నియోజకవర్గాల పరిధిలో ఆలయాలను పట్టించుకోవాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, రాంచందర్‌నాయక్ కోరారు. వీరి ప్రశ్నలకు మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం ఇస్తూ.. టూరిజం ద్వారా రూ.15,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. టూరిజం పాలసీ తీసుకొచ్చామని, అన్ని ప్రాంతాల ఆలయాలు, పర్యాటక ప్రాంతాలకు మేలు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా జోగులాంబ ఆలయాన్ని తప్పకుండా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

కోమటిరెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

- మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు
- బడ్జెట్‌లో హ్యామ్‌రోడ్లపై చర్చ సందర్భంగా నోరుజారిన మంత్రి
- మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర ఆగ్రహం

స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు మంత్రి కోమటిరెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసులిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, వివేకానంద, రాజేశ్వర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. హ్యామ్‌రోడ్లపై చర్చ సందర్భంగా మాజీమంత్రి ప్రశాంత్‌రెడ్డిపై కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు అనుచితమని పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే శనివారం అసెంబ్లీలో గ్రామీణ రోడ్ల నిర్మాణంపై వాడీవేడిగా చర్చ జరిగింది. హ్యామ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం చెప్తున్న లెక్కలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు ఎక్కడా పొంతనలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి నిలదీశారు. ప్రభుత్వానికి ప్రశ్నాస్త్రాలు సంధిస్తూ ఉక్కిరిబిక్కిరి చేశారు. ప్రభుత్వం బడ్జెట్‌లో ఒకటి చెప్తే, మంత్రి ఏమో మరొకటి చెప్తున్నారని, రోడ్లను ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారు? ప్రైవేట్ ఏజెన్సీకి ఎన్నేండ్లకు అప్పగిస్తున్నారు? రాష్ట్రంపై ఎంత భారం మోపుతున్నారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై సమాధానం ఇచ్చేందుకు ప్రసంగించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. ప్రశాంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం గందరగోళానికి దారితీసింది. ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రి కోమటిరెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసును అందజేశారు.

మంజూరుకాని నిధులు... నిలిచిన పనులు

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం ప్రతిపాదించిన హ్యామ్ మాడల్ రోడ్ల నిర్మాణంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పురోగతి మందంచిందని చెప్పారు. మొదలు పెట్టిన పనులు కూడా ఆగిపోయాయని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్పట్నుంచి 55 కిలో మీటర్ల పొడవైన రోడ్ల నిర్మాణాన్ని మాత్రమే పూర్తి చేసిందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం రూ.27వేల కోట్ల అంచనా వ్యయంతో హ్యామ్ మాడల్‌లో 17 వేల కిలో మీటర్ల మేరకు రోడ్ల నిర్మాణం చేపట్టబోతున్నట్టు తెలిపిందని వివరించారు. రాష్ట్రంలో మొత్తం రోడ్ నెట్‌వర్కే 32,717వేల కిలో మీటర్లు అని తెలిపారు. కానీ ప్రభుత్వం 17 కిలోమీటర్ల రోడ్లను నిర్మిస్తామని చెప్పడమేంటని, అందులో ఆర్అండ్‌బీ రోడ్లతోపాటు పంచాయతీరాజ్ రోడ్లు ఉంటాయా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ 15 నెలల పాలనలో	
నిర్మించిన రోడ్లు	55 కి.మీ
బీఆర్ఎస్ పాలనలో	
నిర్మించిన రోడ్లు	8,578 కి.మీ
(రెండులేన్ల రోడ్లు	8218 కిమీ
నాలుగు లైన్ల రోడ్లు	321కిమీ
ఆరు లేన్ల రోడ్లు	39కిమీ)
హ్యామ్ రోడ్లపై ప్రభుత్వ ప్రణాళికలు ఇలా!	
ప్రతిపాదించిన రోడ్ల పొడవు	17 వేల కి.మీ
ప్రభుత్వ అంచనా వ్యయం	రూ.27వేల కోట్లు
రాష్ట్రంలో మొత్తం రోడ్ నెట్‌వర్క్	32,717 కి.మీ
పంచాయతీరాజ్ రోడ్లు ఉంటాయా, లేదా? అన్నదానిపై స్పష్టత ఇవ్వని సర్కారు	

వ్యక్తిగత దూషణలకు దిగిన మంత్రి!

రోడ్ల నిర్మాణానికి సంబంధించి బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమాధానం చెప్తూ చేసిన వ్యాఖ్యలు దుమారం సృష్టిస్తున్నాయి. ప్రభుత్వం వద్ద పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మాడల్ లేదని, హ్యామ్ మోడల్ వేరు, పీపీపీ వేరు అని తెలిపారు. వెంటనే అటువంటి ప్రతిపాదన లేదుకానీ, 2016 నుంచి కేంద్రం దీనిని అమలు చేస్తున్నదని, హ్యామ్ మాడల్‌ను పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని వివరించారు. అధికారులను పంపి అధ్యయనం చేయిస్తున్నామని వివరించారు. ఈ క్రమంలో "ప్రశాంత్‌రెడ్డి ఘనకార్యం నాకు తెలుసు.. సెక్రటేరియట్ కట్టే పనులు చూసుడు.. యాగాలు చేసుడే ఆయనకెరుక'' అని వ్యాఖ్యలు చేశారు. చివరికి సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపు సమాధానం ఇస్తా అంటూ వెళ్లిపోయారు.

సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రశాంత్‌రెడ్డి ఘాటుగా బదులిచ్చారు. కాంగ్రెస్ పాలనలో రోడ్ల నిర్మాణం మందగించిందని మండిపడ్డారు. నిజాలను దాచి మంత్రి కోమటిరెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. "కోమటిరెడ్డి చేపలపులుసు తినుకుంట వాటర్, నీళ్లను కలుపగల సమర్థుడు" అంటూ చురకలంటించారు. మంత్రి వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులతో కలిసి వాకౌట్ చేశారు. అసెంబ్లీ విరామ సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి కోమటిరెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు.

బడ్జెట్ కరెక్టా? మంత్రి కరెక్టా?: హరీశ్‌రావు

సభలో మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి బాధ్యతగా సమాధానమిస్తే బాగుంటుందని హితవు పలికారు. 40 శాతం ప్రభుత్వ, 60శాతం ప్రైవేటు భాగస్వామ్యంతో రోడ్లు వేస్తామంటూ ఆర్థికమంత్రి భట్టివిక్రమార్క బడ్జెట్ బుక్‌లో స్పష్టంగా చెప్పారని తెలిపారు. కానీ అలాంటి ప్రతిపాదనలులేవని మంత్రి కోమటిరెడ్డి సమాధానం ఇస్తున్నారని వివరించారు. అలాగే 60 శాతం నిధులను ప్రభుత్వమే వెచ్చిస్తుందంటూ బడ్జెట్‌కు భిన్నమైన వాదనను వినిపించారని మండిపడ్డారు. బడ్జెట్ బుక్ ఉన్నది కరెక్టా? మంత్రి కోమటిరెడ్డి చెప్పింది కరెక్టా? అని ప్రశ్నించారు. సరైన వివరణ ఇవ్వకపోవడం బాధ్యతారాహిత్యమని వెల్లడించారు. ఇకనైనా స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. "హ్యామ్ మాడల్‌లో 28 వేల కోట్లతో రోడ్లను బాగుచేసే పథకంలో ఏ రోడ్లను, ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారు? ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉందా? 60శాతం అంటే 16,800కోట్లను ప్రైవేటు వాళ్లు పెట్టుబడి పెడితే ఎన్ని ఏండ్లో, ఎంత వడ్డీతో చెల్లిస్తారు? ఈ ఆర్థికభారం రాష్ట్ర ప్రభుత్వం మీద పదేండ్లు పడితే, అది ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి వస్తుందా? ఏటా బడ్జెట్ పెడితే మెయింటెనెన్స్‌కు కూడా మళ్లీ బడ్జెట్ అవసరముంటదని, పదేండ్ల పాటు ప్రభుత్వంపై భారం వేయబోతున్నారా?" స్పష్టతనివ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండర్ నోటీస్ నెం. 09-2025 తేది: 21/03/2025 PUB/0292

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఇంజినీర్/కో-ఆర్డినేషన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.
ముగింపు తేది & సమయం: 17-04-2025న 15:00 గంటలు.

క్ర.సం. 01, **టెండరు నెం:** Engg-GTL-West-1796, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DMM-GY సెక్షన్ (అప్/డౌన్): DEN/వెస్ట్ అధికార పరిధి క్రింద ADEN/ATP సబ్-డివిజన్‌లోని SSE/P.వే/ATP & KLU సెక్షన్లలో స్టేషన్ యార్డ్ లైన్స్ సహా భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనుల ప్రతిపాదన. **ప్రకటిత విలువ (రూ.):** 34057170.95, **బయానా (రూ.):** 320300.00.

క్ర.సం. 02, **టెండరు నెం:** Engg-GTL-West-1797, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DMM-PAK సెక్షన్ (SL): DEN/వెస్ట్ అధికార పరిధి క్రింద ADEN/MPL సబ్-డివిజన్‌లోని SSE/P.వే/KRY, MPL & KCI సెక్షన్లలో స్టేషన్ యార్డ్ లైన్స్ సహా భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనుల ప్రతిపాదన. **ప్రకటిత విలువ (రూ.):** 33397479.34, **బయానా (రూ.):** 317000.00.

క్ర.సం. 03, **టెండరు నెం:** Engg-GTL-West-1798, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: KPD-TPTY (SL) & RU-TPTY (అప్/డౌన్) సెక్షన్లు: DEN/వెస్ట్ అధికార పరిధి క్రింద ADEN/TPTY సబ్-డివిజన్‌లోని SSE/P.వే/PAK & CTO సెక్షన్లలో స్టేషన్ యార్డ్ లైన్స్ సహా భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనుల ప్రతిపాదన. **ప్రకటిత విలువ (రూ.):** 28953779.58, **బయానా (రూ.):** 294800.00.

క్ర.సం. 04, **టెండరు నెం:** Engg-GTL-South-1799, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: రాబోయే వర్షాకాలంలో DEN/వెస్ట్/GTL అధికార పరిధిలో RUBల వద్ద డీవాటరింగ్‌ను ప్రతిపాదించారు (సంవత్సరం 2024-2025). **ప్రకటిత విలువ (రూ.):** 8470060.50, **బయానా (రూ.):** 169400.00.

క్ర.సం. 05, **టెండరు నెం:** Engg-GTL-West-1800, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: ధర్మవరం స్టేషన్ వద్ద కోచ్ వాటరింగ్ ఏర్పాట్లు మరియు క్విక్ వాటరింగ్ సదుపాయాల యొక్క పెంపుదల. **ప్రకటిత విలువ (రూ.):** 9009547 0.39, **బయానా (రూ.):** 600500.00.

క్ర.సం. 06, **టెండరు నెం:** Engg-GTL-West-1801, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: (SW-I) DMM-PAK సెక్షన్-MGB, KCM, NCU, TKU, MCU, TAT, KBA, VLD మరియు KCI స్టేషన్ల వద్ద షెల్టర్ల పెయింటింగ్ మరియు COP వ్యాలీ గట్టర్స్‌కు మరమ్మతులు మరియు (SW-II) DMM-PAK సెక్షన్ - ADEN/MPL సబ్-డివిజన్‌లోని ప్లాట్‌ఫారాలపై స్టాండర్డ్ స్టేషన్ నేమ్‌బోర్డులకు మరమ్మతులు/ఏర్పాటు. **ప్రకటిత విలువ (రూ.):** 9960053.25, **బయానా (రూ.):** 199200.00.

ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.
డివిజినల్ రైల్వే మేనేజర్/ పనులు/గుంతకల్

ఇ-టెండర్ నోటీస్ నెం. S&T/ 04/2025 తేది: 21/03/2025 PUB/0293

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజినీర్/ మెయింటెనెన్స్, దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ వారు 15.04.2025న 15.00 గం.వరకు ఇ-టెండర్లు (ఓపెన్) కోరుతున్నారు.

టెండరు నం.: 01-SNT-04-2025, **పని వివరణ (సిగ్నల్ అండ్ టెలికాం పని):** 1) గుంతకల్ డివిజన్‌లో రాచగున్నేరి స్టేషన్ వద్ద ఇండోర్ మరియు అవుట్‌డోర్ S&T గేర్స్ రిప్లేస్‌మెంట్. మరియు 2) RCG స్టేషన్ వద్ద షంటింగ్ నెక్ మరియు కామన్ లూప్ లైన్ సౌకర్యాలకు సంబంధించి సిగ్నలింగ్ అండ్ టెలికాం ఏర్పాట్లు.
పని ప్రకటిత టెండర్ విలువ: రూ. 68964793.33, **బయానా:** రూ. 494800.00, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు.

ఆఫర్ చెల్లుబాటు తెరచు తేదీనుండి 60 రోజులు ఉంటుంది. పై టెండర్ నోటీస్‌కు ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.
సీనియర్ డివిజినల్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజినీర్/M/గుంతకల్

టెండర్ నెం.GTL-EM-50-2024-25 తేది: 21/03/2025 PUB/0294

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ మెయింటెనెన్స్/ గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండరు నం.: GTL-EM-50-2024-25 **పని పేరు:** గుంతకల్ డివిజన్- గుంతకల్ డివిజన్‌లో హ్యూమన్ సేఫ్టీ మెరుగుదల దృష్ట్యా వివిధ స్టేషన్లు/ సర్వీస్ బిల్డింగ్స్/రైల్వే రెసిడెన్షియల్ క్వార్టర్స్ వద్ద లీకేజ్ కరెంట్ మరియు ఎర్తింగ్ నుండి ప్రొటెక్షన్ కొరకు RCBOs/RC